# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 265 (కాంప్లిమెంటరీ కాపీ) 10-6 - 2024 పేజీలు : 14

Digital Edition




2లో..

## మోదీ అనే నేను..

### అట్టహాసంగా నరేంద్రుడి పట్టాభిషేకం!


- బీజేపీకి 240 సీట్లల్లో గెలుపు
- ఎన్డీఏ కూటమి నేతల మద్దతుతో ప్రధాని మరోమారు బాధ్యతలు స్వీకరణ
- ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ వేదికగా.. ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణస్వీకార వేడుక
- భారత దేశ ప్రధానమంత్రిగా.. మూడోసారి ప్రమాణ స్వీకారం
- వివిధ దేశాధినేతలు, దేశీయ రాజకీయ నేతలు, ఎన్డీఏ మిత్రపక్షాల సహా మొత్తం 8వేల మంది హాజరు
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..
- అట్టహాసంగా.. ప్రమాణస్వీకార మహోత్సవం

ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ వేదికగా.. ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణస్వీకార వేడుక అట్టహాసంగా జరిగింది. 8వేలకు పైగా మంది అతిథుల సమక్షంలో ప్రమాణం చేశారు మోదీ. భారత దేశ ప్రధానమంత్రిగా.. మూడోసారి ప్రమాణ స్వీకారం చేశారు నరేంద్ర దామోదర్‌దాస్ మోదీ. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ వేదికగా ఆదివారం సాయంత్రం.. ఈ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. వివిధ దేశాధినేతలు, దేశీయ రాజకీయ నేతలు, ఎన్డీఏ మిత్రపక్షాల సహా మొత్తం 8వేల మంది అతిథుల సమక్షంలో.. మోదీ చేత ప్రమాణస్వీకారం చేయించారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. అట్టహాసంగా.. ప్రమాణస్వీకార మహోత్సవం..

## తెలంగాణ కాషాయ దళపతికి మోదీ పట్టం

### సంజయ్ కు మంత్రి పదవి...కష్టపడే కార్యకర్తకు దక్కిన గౌరవమిది

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రి పదవి దక్కడంపట్ల తెలంగాణలో హర్షా తిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా బండి సంజయ్ ను తెలంగాణ కాషాయ దళపతిగా పిలుచుకునే బీజేపీ కార్యకర్తల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవంగా వారు భావిస్తున్నారు. పార్టీలో కార్యకర్తగా చేరింది మొదలు ఏ పదవిలో ఉన్నా... నిరంతరం ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు చేయడమే లక్ష్యంగా పనిచేసిన బండి సంజయ్ కు అమాత్య పదవి లభించడం, కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామి కావడం విశేషం. సంజయ్ కు కేంద్ర మంత్రి పదవి లభించడంపట్ల కరీంనగర్ పార్లమెంట్ ప్రజల్లో సంతోషాలు వెల్లివిరుస్తున్నాయి.





బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో పట్టణాలకే పరిమితమైన బీజేపీని మారుమూల పల్లెల్లోకి విస్తరింపజేయడంలో బండి సంజయ్ చేసిన క్రుషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు. ప్రజాసంగ్రామ యాత్రతో 16 వందల కిలోమీటర్లకుపైగా పాదయాత్ర చేసి కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలిచారని, కేసీఆర్ పాలన అంతానికి బండి సంజయ్ పాదయాత్రతోనే అడుగులు పడ్డాయని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ఆనాడు గొంతెత్తి మిగిలినది 2లో...

- సామాన్యుడికి భరోసా
- బండి సంజయ్ చేసిన పోరాటాలు అసామాన్యం
- ప్రజాసంగ్రామ యాత్రతో కేసీఆర్ సర్కార్ పై అలుపెరగని ఉద్యమాలు
- బండి రాజకీయ జీవిత ప్రస్థానమంతా ఒడిదుడుకులే
- మూడుసార్లు ఎమ్మెల్యేగా ఓటమి
- మైనారిటీలు గంప గుత్తగా ఓట్లేసి ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓడించినా వీడని హిందుత్వ వాదం
- నమ్మిన సిద్ధాంతం కోసం ఎందాకైనా తెగించే మనస్తత్వం సంజయ్ సొంతం
- కార్యకర్తలు పిలిస్తే పలికే వ్యక్తి బండి సంజయ్
- కేంద్ర మంత్రి పదవి దక్కడం పట్ల సర్వత్రా హర్షా తిరేకాలు
- కార్యకర్తల్లో ఉప్పొంగుతున్న సంతోషాలు

## పంట పెట్టుబడి సాయం రైతులకు తక్షణం విడుదల చేయాలి



2లో..

- వానాకాలం వచ్చినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదు..
- కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని చిన్న చూపు చూస్తున్నది..
- రైతులు ఆందోళన చెందుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు..
- పంట బోనస్ బోగస్ అయ్యింది.
- మాజీ మంత్రి హరీష్ రావు

## గ్రూప్ 1 ప్రిలిమినరీ... పరీక్ష ప్రశాంతం



- 81.38 శాతంతో 6705 మంది పరీక్షకు హాజరు
- 1534 మంది పరీక్షకు గైర్హాజరు
- జిల్లా కలెక్టర్ ఎం. నుచౌదరి


సిద్దిపేట జిల్లాలో టిజిపిఎస్సి గ్రూప్ 1 ప్రిలిమ్స్ ఎగ్జామ్ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి తెలిపారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో 21 కేంద్రాల్లో నిర్వహించిన టీజీపీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి మరియు గ్రూప్ 1 మిగిలినది 2లో...

## రేవంత్ సర్కార్ మరో గుడ్ న్యూస్


2లో..



- ఇక నుంచి ఆ ఖరీదైన వైద్య సేవలు కూడా ఉచితమే..!



కుడోస్!




## తృటిలో తప్పిన .. పెను ప్రమాదం!

- ఒకే రన్‌వేపై విమానాల ల్యాండింగ్ టేకాఫ్..



2లో..




# చౌడాపూర్ మండలానికి బస్సు సౌకర్యం కల్పించండి..

బస్సు సౌకర్యం లేక నానావస్థలు పడుతున్న విద్యార్థులు,రైతులు, ఉద్యోగులు

రోడ్డు సౌకర్యం అణువుగా ఉన్న కొన్ని గ్రామాలకు నోచుకోని పల్లె వెలుగు బస్సు సౌకర్యం

ఉచిత బస్సు సౌకర్యానికి నోచుకోని మహిళలు, విద్యార్థినులు

ప్రభుత్వం స్పందించి బస్సు రవాణా సౌకర్యాన్ని కల్పించాలన్న గ్రామస్తులు

మహబూబ్నగర్ నుండి కొత్తపల్లి గ్రామానికి గతంలో కొనసాగిన బస్సు సౌకర్యాన్ని యధావిధిగా కొనసాగించాలి



ప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ మండల కేంద్రానికి మరియు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు బస్సు సౌకర్యం లేక నాన అవస్థలు పడుతున్న విద్యార్థిని విద్యార్థులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు,మహిళలు. విద్యార్థులకు జూన్ 12 తారీకు వచ్చేసింది.మేము పాఠశాలలకు,కళాశాలలకు ఎలా వెళ్లాలని ఆందోళన చెందుతున్నారు.బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులతో పాటు,పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.పల్లెవెలుగు బస్సులు పల్లెలకు కాకుండా పట్టణాలకే పరిమితమవుతున్నాయి.దీంతో పల్లె ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి రవాణా సౌకర్యంలేక ఇబ్బందులు పడుతున్నారు.వర్షాకాలంలో ప్రయాణికుల బాధలు వర్ణణాతీతం.మండలం నుంచి ప్రజలు,విద్యార్థులు, వ్యాపారస్తులు కుల్కచర్ల,నవాబుపేట్,పరిగి,మహబూబ్ నగర్,షాద్నగర్ తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు.అయితే సరియైన బస్సు సౌకర్యం లేకపోవడంతో వారు ఇతర ప్రాంతాలకు ప్రయాణాలు సాగించడానికి ఇబ్బందులు పడుతున్నారు.పల్లెలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ఆటోల కోసం పడిగాపులు కాస్తుంటారు.లేదంటే కాలినడకనే ప్రయాణం చేయాల్సి ఉంటుంది.ఇక వర్షాకాలంలో ప్రయాణికుల బాధలు వర్ణణాతీతం.గ్రామాల స్టేజీల నుంచి గ్రామంలోకి వర్షంలోనే నడుచుకుంటూ రావాల్సి వస్తోంది.ఆటోలనే నమ్ముకున్న ప్రయాణికులు...గ్రామాలు బాగుపడాలంటే ఆ గ్రామాల్లో ప్రధానంగా రోడ్డు,రవాణా సౌకర్యం ఉండాలి.ఒక గ్రామానికి ఇంకో గ్రామానికి మధ్య అనుసంధానం చేసేది రవాణా వ్యవస్థనే.కానీ పాలకుల నిర్లక్ష్యం,అధికారుల వైఫల్యం వల్ల మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలకు సరైన రవాణా సౌకర్యం లేదు.బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ఆటోలను నమ్ముకుని ప్రయాణించాల్సి వస్తోంది.దీంతో విద్యార్థులు,వృద్ధులు,మహిళలు ఇబ్బందులు పడుతున్నారు.ఇట్టి విషయం పైన అధికారులు,ఆర్టీసీ సిబ్బంది స్పందించి గ్రామాల్లో బస్సు సౌకర్యం కల్పించాలి.మండలాల పరిధిలోని మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం ఉన్నా ఆర్టీసీ అధికారులు బస్సులు నడపకపోవడంతో ప్రజలు,విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.బస్సు సౌకర్యం లేకపోవడంతో కళాశాలలకు, పాఠశాలలకు సమయానికి రాలేక,ఆర్థికంగా నష్టపోతూ విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారు.దీంతో ప్రజలు, విద్యార్థులు ఆటోలలో వ్యయ, ప్రయాణం చేస్తూ ఇబ్బంది పడుతున్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం లేక విద్యార్థినిలకు,మహిళలకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.బస్సులు నడపాలని అధికారులకు ఎన్నో సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ప్రజలు,విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లో బీటీ రోడ్డు సౌకర్యం ఉన్నా బస్సు సౌకర్యం లేదు...మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలకు బీటీ రోడ్డు సౌకర్యం ఉన్నా పల్లెవెలుగు బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఈ రహదారి పై బస్సులు నడపడానికి ఎటువంటి ఇబ్బంది లేదు.ఈ రహదారి పై బస్సులు నడిపితే మండల కేంద్రంతో పాటు ఆయ గ్రామాల ప్రజలకు,గిరిజన ప్రజలకు ప్రయాణం సులువు అవుతోంది.బిఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యార్థులకు తప్పని కష్టం..గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కళాశాల,పాఠశాల విద్యార్థులు అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్న విద్యార్థుల కష్టాలు ఎవ్వరు పట్టించుకోలేదు..బస్సు సౌకర్యం కల్పించలేదు.

కాంగ్రెస్ పాలనలో అయినా విద్యార్థుల కష్టం తిరునా...ఇప్పుడున్నా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అయిన విద్యార్థుల కష్టాలు తిరునాని విద్యార్థులు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నారు.కుల్కచర్ల నుండి నవాబుపేట్ వరకు బస్సు సౌకర్యం కల్పిస్తే విద్యార్థులకు,ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని విద్యార్థులు,ప్రయాణికులు ఆర్టీసీ అధికారులను,ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు.

## ప్రజా గొంతుక కవి శీర్షిక

### అసూయ ఉంటే...



అసూయ ఓ ప్రతీఘాత గుణం
అది మనసునరాల్లో
పాతుకపోయిన జికా వైరస్
ఎదుటివాడి ఎదుగుదలను
హర్షించని మనస్తత్వం..
మొలకెత్తితే అసూయ విజృంభిస్తుంది
నీ ఆత్మ న్యూనతను కప్పిపుచ్చుకునే
ఆక్రోశమే అసూయ
ఆక్రోశం అసూయకు ప్రాణవాయువు
జూలు దులిపి విరుచుకు
పడుతుంది...
నీ చేతకాని తనాన్నీ సోమరితనాన్నీ
ప్రయత్న రాహిత్యాన్ని
కప్పి పుచ్చుకొనటానికి పరాకాష్టగా
విజృంభిస్తుంది...
చివరకు నిన్ను పతనదశకు
నెట్టుతుంది
ఏడుపు గొట్టుమనిషిగా
నిలబెడుతుంది...
ఎదుగుదలను సవాలుగా తీసుకుంటే
సాహసంతో పిరికితనాన్ని
బుల్డోజరై పాతిపెట్టేస్తే
ఒకవిజయం పక్కనమరో గెలుపు
జండా ఎగరేస్తవు...
కుళ్లు కుంటే మనసు కుళ్ళిపోతుంది
నీ రక్తం కలుషితమవుతుంది
నీ శ్వాస కంపుకొడుతుంది
అసూయను తరిమికొడితే
అనంత శాంతి గెలుపు
మనసునిండా...

ఘంటసాల పెంటయ్య ఎంఏ, బి. ఎడ్, తెలుగు బోధకులు, ఆశ్రమ పాఠశాల కొత్తపల్లి, వికారాబాద్ జిల్లా. చరవాణి : 9704869335.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



వలిగొండ జూన్ 9 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు. రాష్ట్రవ్యాప్తంగా. నేడు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఎన్నికల కోడ్ ముగిసినందున ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను 250 గజాల ఇంటి స్థలంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్ మిగతా రాయితీలు ఇచ్చి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ వలిగొండ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా సంగిశెట్టి క్రిస్టఫర్. మాట్లాడుతూ. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే 250 గజాల ఇంటి స్థలంతో పాటు 25 వేల పెన్షన్ వెంటనే అమలు చేయాలని అన్నారు ఈ సమావేశంలో ఉద్యమకారుల పొలం.మండల అధ్యక్షులు మారగోని .శ్రీనివాస గౌడ్. చాంద్ పాష. శీలం స్వామి., గంధ మల్ల. మల్లమ్మ. బాలయ్య. నోముల శంకర్, సురుపంగా గణేష్. ,ఎక్కల. దేవి. శీను.. మంటి రమేష్. కదిరేణి స్వామి. ఐటిపాముల పుష్ప. మంటి. లింగం. మంటి శంకర్. మునుకుంట్ల ఎల్లయ్య. తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో ఉచిత ఫెర్టిలిటీ శిబిరం ప్రారంభం

శ్రీనివాస హాస్పిటల్ లో నిర్వహించిన ఉచిత ఫెర్టిలిటీ శిబిరాన్ని ప్రారంభించిన-

డాక్టర్ పంతంగి జ్యోతిష్మతి శర్మ

ముఖ్యఅతిథిగా టీఎస్ఎస్ఓరాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్

రాజేంద్ర నగర్ /జూన్ 09(ప్రజా గొంతుక )



శంషాబాద్ పట్టణంలో శ్రీనివాస హాస్పిటల్ లో నిర్వహించిన ఉచిత ఫెర్టిలిటీ శిబిరాన్ని ప్రారంభించిన

డాక్టర్ పంతంగి జ్యోతిష్మతి శర్మ ఎం .బీ .బీ ఎస్ గోల్డ్ మెడలిస్ట్ %ఢ% స్టేట్ టాపర్,టీఎస్ఎస్ఓరాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉచిత స్కాన్, ఉచిత పరీక్షలు, మందులు ఇవ్వడంతో పాటు ప్రతి ఒక్కరు తల్లి కావాలనుకున్నప్పటికీ దురదృష్టశవత్తు తల్లి కాలేనప్పుడు సమాజం వికక్షణం ఎదుర్కొంటు కృంగిపోవనవసరం లేదు ప్రస్తుతం సైన్స్ సాధించిన అపూర్వమైన ప్రగతి తో అలాంటి దంపతుల నుండి అండాన్ని వీర్యాన్ని సేకరించి ల్యాబ్లో ఫలదీకరణ చేసి టెస్ట్ పద్ధతి ద్వారా పిల్లలను పుట్టించడానికి అవసరమైన అన్ని సదుపాయాలు అందరికీ అందుబాటులో మన రాఘవేంద్ర ఫెర్టిలిటీ సెంటర్ లో ఉన్నాయి. వైద్య చికిత్స విధానంలో అపారమైన అనుభవం కలిగిన డాక్టర్ పి.జ్యోతిష్మతి శర్మ ఆధ్వర్యంలో నడుస్తున్న, రాఘవేంద్ర ఫెర్టిలిటీ సెంటర్లో ఇప్పటికే చాలామంది దంపతులు వైద్యం చేయించుకుని మాతృత్వాన్ని పొంది ఉన్నారు కావున సంతానం లేనివారు బాధపడుతున్న దంపతులు రాఘవేంద్ర ఫెర్టిలిటీ సెంటర్ కి వచ్చి తల్లిదండ్రులు కావాలనుకునే కలను నెరవేర్చుకోగలరని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీసాల వంశీ, సుదర్శన్ ,జానీ తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



వలిగొండ జూన్ 9 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ నుండి.భువనగిరి నల్గొండ వెళ్లే మెయిన్ రోడ్డు. మూసి బ్రిడ్జి పై గుంటలు ఏర్పడడంతో స్థానిక ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ఆదివారం బ్రిడ్జిని పరిశీలించారు వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్// నల్గొండ జిల్లా// నాగార్జునసాగర్ నియోజకవర్గం//

:హైదరాబాద్ బోడుప్పల్ లో ఓర్సు వెంకటేశ్వర్లు దేశాలమ్మ కూతురి నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ మరియు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి తిరుమలగిరి వైస్ ఎంపీపీ దిలీప్ రెడ్డి, నందికొండ మున్సిపాలిటీ చైర్మన్,తిరుమల కొండ అన్నపూర్ణ, కొండలు, వైస్ చైర్మన్ సలహాదారుడు ఆదాసు విక్రమ్,9 వార్డ్ కౌన్సిలర్ ఇర్ల రామకృష్ణఆర్కే మాజీ యంపిపి తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,ఓర్సు శ్రీను, పాపిరెడ్డి, మైలపల్లి రమణ, చిత్రం శ్యాము, కారంపూడి శివ, తేజ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ,మైసమ్మ, రామాలయ దేవాలయాలకు నూతన కమిటీ ఎన్నిక



నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవ ఎన్నికైన నాగిళ్ల బిక్షపతి

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

శంషాబాద్ మున్సిపల్ పరిధిలో నీ,ఎయిర్పోర్ట్ కాలనీ ఆదివారం ఉదయం , ఎయిర్పోర్ట్ కాలనీ లోని పోచమ్మ గుడి దేవాలయంలో సిద్దేశ్వర ఎయిర్పోర్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు సురేష్ గౌడ్ నిర్వహించిన,నూతనంగా దేవాలయాల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. పోచమ్మ దేవాలయం శ్రీరాములు ఆలయం మైసమ్మ ఆలయంలో కు అధ్యక్షులుగా,నాగిళ్ల బిక్షపతి,ఎన్నుకోవడం జరిగింది,ఉప అధ్యక్షులు గా జెనిగా గోపాల్ యాదవ్,జనరల్ సెక్రటరీ: నానం వెంకటేష్,వర్కింగ్ ప్రెసిడెంట్: బొల్లు బాబూలాల్,జాయింట్ సెక్రటరీ: జెనిగా రాజు యాదవ్జాయింట్ సెక్రెటరీ: బొల్లు శ్రీనివాస్,జాయింట్ సెక్రెటరీ: బబ్బురు సిద్దేశ్వర్ గౌడ్జాయింట్ సెక్రెటరీ: శానమని సిద్దులు ముదిరాజ్,ట్రెజరర్: సల్ల శ్రీనివాస్ ముదిరాజ్,ట్రెజరర్: బబ్బురు రామకృష్ణ గౌడ్, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కమిటీ సభ్యులు మాట్లాడుతూ, దేవాలయం అభివృద్ధికి మరియు హిందూ మతానికి అభివృద్ధి చెందడానికి పాటుపడుతామని మమ్ముల్ని దేవాలయాలకు కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నందుకు ఎయిర్పోర్ట్ కాలనీ అధ్యక్షులకు సురేష్ గౌడ్, కాలనీ పెద్దలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేయుచున్నాము.



## తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో పైళ్ల. రాజ వర్ధన్ రెడ్డి .

భువనగిరి జూన్ 9

ప్రజా గొంతుక ప్రతినిధి



భువనగిరి నియోజకవర్గంలో ఆనాటి తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న రాష్ట్ర నాయకులు పైల్ల రాజవర్ధన్ రెడ్డి వీరు రాష్ట్ర ఉద్యమంలో రాష్ట్ర సాధనలో భాగమై అనేక కార్యక్రమాలు తిండి తిన్న తినకున్న తోటి ఉద్యమకారులను వెంట వేసుకొని పోలీ సులు అరెస్టులు చేసిన బైండోవర్లు చేసిన లాటి దెబ్బలు కొట్టిన అదరక బెదరక ఉద్యమాన్ని తీవ్రతరం చేశారు వీటన్నింటిని పోలీసులు గమనిస్తూ వీరి వల్ల ఉద్యమం ఉధృతమైన తున్నదని ఉద్దేశంతో వారిని ఎలా అయినా.కట్టడు చేయాలని ఉద్దేశంతో అనేక కేసులు వారిపై మోపడం జరిగింది వారి వెంట వారి అడుగుజాడల్లో అడుగులు వేస్తూ ఉద్యమం అంటే ఊపిరి అంటూ తెలంగాణ కోసం తమ ప్రాణాలైనా ఇస్తామంటూ వారి వెంట నడిచిన ఉద్యమకారులు అనేకమంది భువనగిరి నియోజకవర్గంలో అనేక రకాలుగా ఉద్యమాన్ని కొనసాగించారు వారి ఆశలు నెరవేరి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం వారు ఆర్థికంగా అనేక రకాలుగా తెలంగాణ రాష్ట్ర సాధన ఆర్థికంగా నష్టపోయారు వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని తోటి. ఉద్యమకారులు కోరుతున్నారు.కానీ తెలంగాణ పునర్నిర్మాణం కోసం వారు పాటుపడాలని తెలంగాణ ప్రజలు కోరుచున్నారు.

## నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న శ్యాంసుందర్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

నేతాజీ యువజన సంఘం సీనియర్ సభ్యులు పగిళ్ల శ్రీనివాస్ కుమార్తె కుమారుడు నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్ని ఆశీర్వదించిన నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముదిగొండ మహేష్,మాజీ అధ్యక్షులు మునుకుంట్ల నర్సింహ్మాగౌడ్, బుర్ర ముత్యాలుగౌడ్, మాజీ ప్రదాన కార్యదర్శి నెల్లికంటి హరిప్రసాద్, సంఘం సభ్యులు కలగోని జంగయ్యగౌడ్,బుర్ర రాకేష్,తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను కలిసిన అబ్దుల్ సమ్మద్



వలిగొండ జూన్ 9 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ.మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల నాయకుడు మహమ్మద్ అబ్దుల్ సమ్మద్ నూతనంగా పట్టా బద్రుల ఎమ్మెల్సీ గా ఎన్నికైన తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

## ఎన్.కే సింజంట ఆధ్వర్యంలో రైతుల అవగాహన సదస్సు



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్లలో ఎన్.కే సింజంట ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చుట్టుపక్క గ్రామాల నుండి 300 మంది రైతులకు పైగా వచ్చి రైతు యొక్క అవగాహన సదస్సును విజయవంతం చేశారని కంపెనీ ప్రతినిధులు తెలిపారు .ఈ అవగాహన సదస్సులో ఎన్ కె 6802 మొక్కజొన్న గురించి రైతులకు వివరించరని,ఖరీఫ్ లో మరియు రబీలో ఈ రకం ఎన్.కె 6802 అధిక దిగుబడులను ఇస్తుందని ఈ విత్తన రకం రైతులకు లాభదాయ సాటిగా ఉంటుందని సింజంటా ప్రతినిధులు వివరించారు. రైతుల సందేహాలకు సమాధానం ఇచ్చారు.ఈ సదస్సులో కంపెనీ ప్రతినిధుల డి ఎల్ ఎం, బి.ఎం, ఆగ్రోనిమిస్ట్, టీ .ఎం , డిస్ట్రిబ్యూటర్స్, రైతులు పాల్గొన్నారు.

## శీ వెంకటేశ్వర హెూం వరల్డ్ దుకాణ సముదాయాన్ని ప్రారంభించిన జువ్వాడి కృష్ణారావు





ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో ఆదివారం శ్రీ వెంకటేశ్వర హెూం వరల్డ్ దుకాణ సముదాయాన్ని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువాడి కృష్ణారావు ప్రారంభించారు జువ్వాడి కృష్ణారావుతో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ అల్లూరి మహేందర్ రెడ్డి కరీంనగర్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజో జి సదానంద చారి చిట్టి మిల్లి రంజిత్ గుప్తా వాసం అజయ్ మల్లేశం రఫీ పిన్నంశెట్టి మధుసూదన్ వ్యాపార నిర్వహకులు గుండ శ్రీనివాస్ జొన్నల బద్రీనాథ్ నల్లమాసు శ్రీనివాస్ గోలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి మోడీ,ఎంపీ అరవింద్ గెలుపు పట్ల కోరుట్ల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల పట్టణంలోని ఆదివారం రోజున భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ తెలంగాణలో 8 పార్లమెంట్ సీట్లు భారీ మెజార్టీతో గెలవడం జరిగిందని,భారతీయ జనతా పార్టీ కార్యకర్తల కృషి వల్ల తెలంగాణలో 8 ఎంపీ సీట్లు గెలుచుకోవడం పట్ల నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఇందూరు పార్లమెంటు సభ్యులు గా ధర్మపురి అరవింద్ గెలుపొందిన సందర్భంగా కార్యకర్తలు ధర్మపురి అరవింద్ కి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రంలో మరొక్కసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేయడం పట్లా పట్టణ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారని బిజెపి నాయకులు తెలిపారు.

# ఉద్యమకారుల సమ్మేళన సభను జయప్రదం చేయండి

### తెలంగాణ జేఏసీ నాయకులు కే అర్జున్ రావు,పూర్ణకంటి రామారావు పిలుపు.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

జూన్ 12వ తేదీన వైరా పట్టణంలో తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చుకుందామని ఉద్యమకారుల సమ్మేళన సభను జయప్రదం చేయండి ఈ సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రాజకీయ జేఏసీ ఛైర్మన్ ప్రొ? కోదండరాం జరువుతున్నారని తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం సభను జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు కే అర్జున్ రావు పూర్ణ కంటి రామారావు పిలుపుచ్చారు. వైరాలో విక్రం భవనంలో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళన సభ సన్నాహక సమావేశం సంగమేశ్వర ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. కె అర్జున్ రావు, పూర్ణకంటి రామారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఆ చల్లని సముద్ర గర్భం దాచిన బడబానల మెంతోఆ నల్లని ఆకాశంలోకానరాని భాస్కరులెందరో' అన్న తెలంగాణ మహా కవి దాశరథికృష్ణమాచార్య ఆవేదన సాక్షిగా 1969లో తొలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమం మొదలుకొని 2014 వరకుజరిగిన మలిదశ ఉద్యమాలలో వేలాది మంది అమరులయ్యారన్నారు . ఆ ఉద్యమ సూర్యుల నెత్తుటి బలిదానాలతోప్రత్యేక తెలంగాణ కల సాకారమైన విషయం విదితమేనన్నారు . తెలంగాణ భాష, యాసపై జరిగిన వలస పాలకుల దాడిని ప్రతిఘటిస్తూ ఆత్మగౌరవం కోసం 1969లో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడిందన్నారు . దశాబ్దాల ఆంధ్ర వలసపాలకుల దోపిడీ పాలనతో సాగునీరు లేక నోళ్ళు తెరిచిన బీళ్లతో తెలంగాణ నేల తల్లి ఎడారిగా, ఆ తల్లిబిడ్డలు ఆకలితో అస్థిపంజరాలయింద్రనీ , నీళ్లు, నిధులు, నియామకాలు అన్న నినాదమే ఊపిరిగా మలిదశఉద్యమం మరింత ఉధృతంగా దీర్ఘకాలికంగా కొనసాగిందన్నారు . ప్రొ? కోదండరాం సార్ చైర్మన్గా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర రాజకీయ జేఏసీ ఆధ్వర్యంలో కార్మిక, కర్షక, విద్యార్థి, మేధావులతో పాటు కలం యోధులుసహితం కదం తొక్కారన్నారు . నిరహార దీక్షలు, ధర్నాలు, వంటా వార్పులాంటి శాంతియుత ఉద్యమాలు మొదలుకొనిరాస్తారోఖో, రైల్ రోబో లాంటి మిలిటెంట్ ఉద్యమాలలో ఎందరో తెలంగాణ బిడ్డలు రక్త తర్పణ చేశారన్నారు .ఒకనాడు చైనాలో జరిగిన లాంగ్ మార్చ్ ను తలపించిన మిలియన్ మార్చ్లో నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు,కూలీలు లక్షలాది మంది తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో ట్యాంక్ బండపై కదం



తొక్కారన్నారు . అంతిమంగా 1200మంది ఆణిముత్యాల్లాంటి తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలతో మూడు తరాల తెలంగాణ ప్రత్యేక కల సాకారమైందన్నారు . రాష్ట్రం ఏర్పడి దశాబ్దం గడిచిందన్నారు . కానీ తన సొంత బిడ్డల స్వార్ధ, అవినీతికర పాలనతో

తెలంగాణ తల్లి మళ్లీ దోపిడీకి, వంచనకు, దగాకు గురైందన్నారు . మిగులు నిధులతో ఏర్పడిన ప్రత్యేక తెలంగాణరాష్ట్రం 7లక్షల కోట్ల రూపాయల అప్పులపాలైందన్నారు . సాధించుకున్న తెలంగాణను కొందరు తమ స్వార్థానికి

వాడుకొని ఉద్యమ కారులను బలి చేశారన్నారు . అవమాన పరిచారన్నారు . కన్నతల్లిలాంటి తెలంగాణ రాష్ట్రాన్ని బడా కాంట్రాక్టర్లకు దోచిపెట్టారన్నారు . ఈ ద్రోహాన్ని సహించమని, అవినీతి, నియంతలైన నీరో చక్రవర్తులను, నయానైజాం ఫ్యూడల్ దురహంకారులను తమ ఓటు హక్కు అనే వజ్రాయుధంతో గద్దె దించారన్నారు . నిజమైన తెలంగాణరాష్ట్రాన్ని పునర్మించుకుందామనీ, ఉద్యమకారులను గౌరవించుకుందానునీ, తెలంగాణ రాష్ట్ర ఫలాలు అందరికిసమానంగా అందాలనీ ఆకాంక్షిస్తున్నామన్నారు . జూన్ 12న వైరా పట్టణంలో జరిగే తెలంగాణ ఉద్యమకారులసమ్మేళన సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరుతున్నాము. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు ఓర్సు శ్రీను, ఎలదండి బాబు,పాశం అప్పారావు, తడకమల్ల సీతారాములు, కళాకారులు గడ్డం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు

# రాష్ట్రస్థాయి బస్సుపాస్ సౌకర్యం కల్పించాలి

### జర్నలిస్టు యూనియన్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందునాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు రాష్ట్రస్థాయి బస్సు పాస్ సౌకర్యాన్ని వర్తింపజేయాలని జర్నలిస్టు యూనియన్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందునాయక్ కోరారు. గత ప్రభుత్వం జారీచేసిన అక్రిడేషన్ కార్డులు ఈ నెల30తో ముగియనుండడంతో కొత్త అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా జారీ చేసే అక్రిడేషన్ కార్డులతో పాటు ఈసారి గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా రాష్ట్రస్థాయి బస్సు పాసులను కల్పించాలని డిమాండ్ చేశారు. కొత్త ప్రభుత్వం కొలువుధీరడంతో రాష్ట్రంలో జర్నలిస్టులు దీర్ఘకాలికంగా ఎదురుచూస్తున్న ఇండ్లస్థలాల సమస్యతోపాటు అసంపూర్తిగా ఉన్న హెల్త్ కార్డుల పనితీరు, ఇతర సమస్యలు పరిష్కారం అవుతుందనే ఆశతో ఎదురుచూస్తున్నారని అయన అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు మీడియా యజమాన్యాలు ఎలాంటి జీతభత్యాలు ఇవ్వకున్నా కేవలం సమాజానికి తమ వంతు సేవలు అందించాలనే ఉద్దేశంతో జర్నలిజంపై మమకారంతో ఏళ్ల తరబడి అనేక ఇబ్బందులు ఎదుర్కొని జర్నలిజంలో కొనసాగుతున్నారని అన్నారు. మీడియా రంగానికి గ్రామీణ ప్రాంత జర్నలిస్టులే మూలస్తంభాలని అలాంటి గ్రామీణ ప్రాంత జర్నలిస్టులను ప్రభుత్వం అక్కున చేర్చుకొని దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరారు. మండల కేంద్రాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఉమ్మడి జిల్లా పరిధి వరకే బస్సుపాసు వర్తిస్తుందని, ఇతర అవసరాలరిత్యా హైదరాబాద్, ఇతర జిల్లాలకు వెళ్లాలంటే సొంత డబ్బులతో ప్రయాణం చేయాల్సి వస్తుందని అన్నారు. అత్యవసర మెరుగైన వైద్యం, ఇతర అవసరాల కోసం హైదరాబాద్ తప్పనిసరిగా మారిందన్నారు. నియోజకవర్గ కేంద్రాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు 1/3 బస్సుపాసులు కాకుండా రాష్ట్రస్థాయి ఉచిత బస్సు పాస్ సౌకర్యాన్ని కల్పించాలని అయన డిమాండ్ చేశారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,



రాష్ట్రంలోని అన్ని జర్నలిస్టు యూనియన్ నాయకత్వాలు స్పందించి అక్రిడేషన్ కలిగిన ప్రతి జర్నలిస్టుకు రాష్ట్రస్థాయి ఉచిత బస్సుపాసులు ఇప్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు.

# రామోజీరావుకు ఘన నివాళులు అర్పించిన జువ్వడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతి పట్ల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ఆదివారం కోరుట్ల పట్టణంలోని జువాడి భవన్ లో రామోజీరావు సంతాప సభ నిర్వహించారు ఈ సందర్భంగా జువ్వడి కృష్ణారావు మాట్లాడుతూ పత్రికా రంగంలోనే కాకుండా సినిమా వ్యాపార రంగంలో సేవా రంగాలలో రామోజీరావు చేసిన సేవల్ని కొనియాడారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజో జి సదానంద చారి చిట్టి మిల్లి రంజిత్ గుప్తా సోషల్ మీడియా కోఆర్డినేటర్ వాసం అజయ్ మల్లేష్ రఫీ తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 78 వ ఆవిర్భావ దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 78 వ ఆవిర్భావ దినోత్సవాన్నీ పురస్కరించుకొని స్థానిక ఎస్టీయు భవనము నందు సంఘ పతాకాన్ని జిల్లా అధ్యక్షులు కల్లూరి రమేష్ ఆవిష్కరించి ప్రసంగించారు.ఉపాధ్యాయుల హక్కులు సమస్యల పరిష్కారం కోసం నిజాం ప్రభుత్వ కాలంలో కామ్రేడ్ మాగ్దూం మొయినుద్దీన్ నాయకత్వం లో 1947 లో ఏర్పాటైన మొట్టమొదటి ఉపాధ్యాయ సంఘం ఎస్టీయు సంఘం అని అన్నారు.ఉపాద్యాయ లోకానికి పిఆర్సీ,డిఎ,పెన్షన్ లను సాధించి పెట్టిన సంఘం ఎస్టియు అని కొనియాడారు.ఎస్టియు ముందు తరం నాయకులైన కాళోజీ, ప్రో,,జయశంకర్ సార్,పూర్వ ఎమ్మెల్సీ అయిన వాణీ విజయరామారావు.రామ మూర్తి మొదలైన నాయకుల అడుగు జాడల్లో పయనిస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతిన పునారు.అదేవిధంగా పెండింగ్ పి ఆర్ సి,డి ఎ బకాయిలు 3 డిఎ ల విడుదల పి ఆర్ సి నివేదికను తక్షణమే తెప్పించుకొని అమలు




చేయాలని నాయకులు డిమండ్ చేశారు.పాఠశాలలో స్వీపర్లు, స్కవేంజర్స్ ను నియమించాలని ప్రతి పాఠశాలకు ఉచిత విద్యుత్తు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేవులపల్లి గణేశం,రాష్ట్ర నాయకులు శ్రీనివాస్,బి జంగయ్య,చంద్ర మౌళి,మట్టయ్య,చిట్టెంపల్లి నర్సింహా, నర్సిరెడ్డి,దానయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిత్రకళలో తృతీయ బహుమతి సాధించిన ఇరుకుల్ల వీరేశం





**- మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా 20 వేల రూపాయల నగదు**

ప్రజా గొంతుక ఓదెల :

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం జిలకుంట గ్రామానికి చెందిన గ్రామీణ యువ ఫోటోగ్రాఫర్ ఇరుకుల్ల వీరేశం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిష్టాత్మకమైన అవార్డు సాధించారు.

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదాపూర్ లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీ నిర్వహించిన అఖిల భారత చిత్రకళా పోటీలో

ఇరుకుల్ల వీరేశం తీసిన ఛాయాచిత్రం తృతీయ బహుమతిని గెలుచుకుంది.

2018లో ప్రారంభమైన ఆల్ ఇండియా ఆర్ట్ కాంపిటీషన్ అండ్ ఎగ్జిబిషన్ దేశంలోని సమకాలీన కళా పద్ధతులను అనుసంధానించడానికి ఈ సంస్థ ప్రతి ఏటా చిత్ర కళాకారులను గుర్తించి సన్మానిస్తోంది. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన 5వ ఎడిషన్ పోటీలో వీరేశం ఈ బహుమతి గెలుపొందారు.

దేశవ్యాప్తంగా వివిధ నగరాల నుంచి 600 మంది చిత్రకారులు తాము తిసిన చిత్రాలను ఈ పోటీలకు పంపించగా యువ చిత్రకారుడు వీరేశం తీసిన ఫోటోకు తృతీయ స్థానం దక్కింది. శనివారం హైదరాబాదు లోని మాదాపూర్ లో అంగరంగ వైభవంగా నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా వీరేశం 20 వేల రూపాయల నగదు తో పాటు ప్రశంసా పత్రాన్ని అందు కున్నారు.

ఈ సందర్భంగా బహుమతి విజేత వీరేశం మాట్లాడుతూ.... రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తాము తీసిన ఛాయాచిత్రానికి తృతీయ బహుమతి రావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువకళాకారులను ప్రోత్సహించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలన్నారు.

ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ కె. లక్ష్మి ఐఏఎస్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ పోటీలో పాల్గొన్న కళాకారులు రూపొందించిన 162 ఉత్తమ చిత్రాలను మాదాపూర్ లోని ఆర్ట్ గ్యాలరీలో ప్రదర్శన కొరకు ఉంచినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రథమ బహుమతి సాధించిన కర్ణాటక కు చెందిన చంద్రకాంత్ పాటిల్ మరియు దేశంలోని వివిధ చిత్రకారులతోపాటు హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మూడోసారి ప్రధాన మంత్రి గా నరేంద్రమోడి



**-బీజేపీ నాయకుల సంబరాలు**

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

నరేంద్ర మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధాన మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా యదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ బస్టాండ్ జాతీయ రహదారి పై మరియు తంగడపల్లి గ్రామంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు ఆనందోత్సవంతో బాణాసంచా పేల్చి ,స్వీట్లు పంచి సంబరాలు జరుపుకొని,విజయోత్సహ ర్యాలీ లో పాల్గొనడం జరిగిందని భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ ఉపాధ్యక్షులు గట్టు మొగలయ్య అన్నారు.

# ఇంటింటికి ఇందూజ్ఞాన ధర్మ ప్రచారం



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ మండలంలోని సిద్దెంకి గ్రామంలో హిందూ జ్ఞాన వేదిక సభ్యులు ధర్మ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ జ్ఞాన వేదిక సభ్యులు మాట్లాడుతూ హిందూ జ్ఞాన ధర్మ ప్రధాత,సంచలనాత్మక రచయిత శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారు రచించిన 100 ఆధ్యాత్మిక గ్రంథాలను మరియు త్రైత సిద్ధాంత భగవద్గీతను ఇంటింటికి పరిచయం చేసినట్లు తెలిపారు. భగవద్గీతలో శ్రీకృష్ణ భగవానుల వారు భక్తి యోగం 10వ శ్లోకంలో నా కొరకు పనులు చేయుము. నా కొరకు పనులు చేయుట వలన మోక్షాన్ని ఇస్తాను అన్నాడు. కాబట్టి శ్రీకృష్ణ పరమాత్ముని పని అయిన గీతా ధర్మ ప్రచారం చేస్తే ఆయన పని చేసినట్లు అవుతుందని మోక్షానికి దగ్గరగా వెళ్తామని తెలిపారు. కాబట్టి శ్రీకృష్ణ భగవానుడు తెలిపిన ఆ గీతాధర్మములను ప్రతి ఇంటికి చేరవేయవలసిన బాధ్యత ప్రతి జ్ఞాని అయిన హిందువుకు ఉంటుందని అందరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకొని దేవదేవుడైన శ్రీకృష్ణ పరమాత్మునిలోకి ఐక్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవేంద్ర,పంచక్షరి అశోక్,ఉపేందర్, శివరామకృష్ణ,లక్ష్మీనారాయణ, శంకర్,సాయి రాజు,యాదగిరి, లతా,మాధవి,సుకన్య పాల్గొన్నారు..

# పెంబర్తి గ్రామంలో ఘనంగా బీజేపీ నాయకుల సంబరాలు





**-మోడీ మూడవ సారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం సందర్భంగా బాణాసంచా పేల్చి సంబరాలు**

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

వికసిత్ భారత్ సంకల్ప లక్ష్యసాధనగా ముందుకు సాగుతూ సుపరిపాలన,అభివృద్ధి,పేదల సంక్షేమం కేంద్ర బిందువులుగా పాలన చేసి,ప్రజల మన్ననలు పొంది వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన నరేంద్ర మోదీ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ బీజేపీ పెంబర్తి గ్రామశాఖ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో గ్రామంలో బీజేపీ కి ఓటు శాతం పెరిగిందని,అదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో ఎన్నిక ఏదైనా బీజేపీ నాయకులు పోటీ ఇస్తారని గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని దానికి గ్రామస్తుల సహకారం ఉండాలని,గ్రామంలో సమస్యల సాధనే లక్ష్యంగా పనిచేస్తామని నిజాయితీగా పని చేసేది ఒక్క బీజేపీ కార్యకర్తలు మాత్రమే అని,యువత,మేధావులు,సామాజిక సేవకులను పార్టీ ఆహ్వానిస్తోందని అన్నారు. అందరి సహకారంతో పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు బండ మల్లిఖార్జున్,బండ శ్రీను,శ్రీమన్నారాయణ,సీనియర్ నాయకులు బాలగాని శ్రీనివాస్,నర్సయ్య,బుడిగె శ్రీనివాస్,నాయకులు అంబాల వినయ్ కుమార్,గొలనుకొండ శ్రీనివాస్,ఆకుల శరత్,గుండా ఆంజనేయులు,బండ సత్తయ్య,బంగిమటం నాగభూషణం,నీర్మాలా భాస్కర్, అంబాల శివనాథ్,అయిల మాధవా చారి,భాస్కరా చారి,రాజు,సోమ నరసింహ చారి,అంబాల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

### ఏసిఎఫ్ ఎక్స్-రే క్యాంపు సెంటర్ కొత్తపల్లి డాక్టర్ నరేష్ చంద్ర సమక్షంలో

# క్షయ వ్యాధి అనుమానితులకు ఉచిత శస్త్ర చికిత్సలు

ప్రజాగొంతుక,చౌడాపూర్:

మహబూబ్ నగర్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ క్రిష్ణ,క్షయ నివారణ అధికారి మహ్మద్ రఫీఖ్ ఆదేశానుసారం,నవాబ్ పేట వైద్య అధికారులు డాక్టర్ నరేష్ చంద్ర సమక్షంలో నేడు ఏసిఎఫ్ ఎక్స్-రే క్యాంపు సెంటర్ కొత్తపల్లి టీబీ ఉంది. చౌడాపూర్ మండలం కొత్తపల్లి సబ్ సెంటర్ దగ్గరకి క్షయ వ్యాధి అనుమానితులను తీసుకొని రావలెను అని వైద్య అధికారులు తెలపడం జరిగింది. దగ్గు,శ్వాసకోశ ఇబ్బందులు ఉన్న అనుమానితులకు లేదా క్రింది వ్యాధి లక్షణాలు కలిగిన వారు(అంటే)

(4ఎస్) లక్షణాలు 15 రోజులకు మించి దగ్గు,సాయంకాలం జ్వరం,బరువు తగ్గుతూ ఉన్నా,రాత్రిళ్ళు చెమటలు పడుతూ ఉన్న లక్షణాలు ఉన్న అనుమానితులు క్యాంప్ కు హాజరు కావాలి. కావున పైన తెలుపబడిన వ్యాధి లక్షణాలున్న వారిని తెమడ పరీక్షకు తీసుకొని రావలెను. తెమడ/కళ్ళె పరీక్ష చేయు స్థలం:-గ్రామము

కొత్తపల్లి. సమయం:ఉదయం 09:00 గంటలకు తప్పనిసరి తీసుకొని రావలెను. 2017 నుండి

2023 సంవత్సరం లలో టీబీ మందులు తిని క్షయవ్యాధి (క్యూర్)లేదా (నయమైన వారిని) మరియు టీబీ /క్షయ లక్షణాలు ఉన్న వారు కూడా తప్పనిసరి రావాలి,ప్రస్తుతం టీబీ కేసు ఫ్యామిలీ మెంబెర్స్,డయాబెటిక్, బీపీ కేసెస్ (4ఎస్ టీబీ సింటమ్స్), హెచ్ ఐ వి పాజిటివ్స్ కేసెస్, మల న్యూట్రిషన్,పొగ తాగే వారు ఆల్కహాల్ తీసుకునేవారు,మూత్రపిండాల వ్యాధిగ్రస్తులు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు తప్పకుండా హాజరు కావాలన్నారు. స్టేర్లింగ్ కొత్త టీబీ సస్పెక్ట్ కేసు లకు నిక్షయ్ ఐడి చేసుకొని రావాలని నవాబ్ పేట వైద్యాధికారులు తెలపడం జరిగింది.

# లయన్స్ సేవలు పెంచేందుకు అనుగుణంగా సభ్యుల సంఖ్య పెరగాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ (జూన్ 9):

సమాజంలోని అవసరార్థులను ఆదుకోవడానికి లయన్స్ క్లబ్బుల సేవా కార్యక్రమాలు పెంచేందుకు అనుగుణంగా లయన్స్ సభ్యుల సంఖ్య పెరగాలని 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ కుందూరు వెంకటరెడ్డి అన్నారు. ఆదివారము జనగామ లోని సాన్ మెరియా హైస్కూల్లో నిర్వహించిన రీజియన్ 6,7, 8 క్లబ్ సారథుల శిక్షణ శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. రీజియన్ చైర్మన్ లు ఆర్.వెంకట్ రెడ్డి,కె.భాస్కర్ రెడ్డి,సి.హెచ్.రవీందర్ రెడ్డి ల

ఆద్వర్యంలో నిర్వహించిన ఈశిబిరంలో మహబూబబాద్, తొర్రూరు,పాలకుర్తి,జనగామ, చేర్యాల ప్రాంతాల నుండి లయన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లబ్ సారధులైన అధ్యక్షులు,కార్యదర్శులు,కోశాధికారులుగా ఎన్నికైన లయన్ నాయకులకు అభినందనలు తెలిపారు. మీ సారథ్యంలో క్లబ్బు అభివృద్ధి సాధించేందుకు మీరు కృషి చేయాలని కోరారు. క్లబ్ అధ్యక్షుల బాధ్యతల గురించి పూర్వ జిల్లా గవర్నర్ లయన్ డా. డి.లవకుమార్ రెడ్డి,కార్యదర్శుల బాధ్యతల గురించి పూర్వ జిల్లా గవర్నర్ లయన్ తమ్మెర లక్ష్మీ నరసింహ రావు,కోశాధికారి బాధ్యతల గురించి తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశు రాములు ఏక కాలములో విడి విడి గా బోధించారు. ఇంకా క్లబ్ రిపోర్ట్స్ గురించి జిల్లా అడ్మినిస్ట్రేటర్ చంద్రగిరి ప్రసాద్,మహిళాభ్యుదయం గురించి వి.శారద,లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సేవల గురించి సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి,మీటింగు టైమ్ మేనేజ్ మెంట్ గురించి ఫస్ట్ వైస్ జిల్లా గవర్నర్ లయన్ డా. కె. చంద్రశేఖర్ ఆర్యా,సేవా కార్యక్రమాల గురించి జి.ఎస్. టి.కోఆర్డినేటర్ లయన్ ఆర్. రమణారెడ్డి తో పాటు జిల్లా క్యాబినేట్ కార్యదర్శి సయ్యద్ హాబీబ్,రీజియన్ చైర్మన్ లు సి. హెచ్.రవీందర్ రెడ్డి,కలువల భాస్కర్ రెడ్డి, ఆర్.వెంకట్ రెడ్డి లు ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ లు పి. జయహరి,ఆర్.ప్రవీణ్ కుమార్, శ్రీభాష్యం రఘు,బజ్జూరి వేణుగోపాల్,రీజియన్ కార్యదర్శులు పి.వి.ప్రసాద్,కన్న




శ్రీనివాస్,పి.వెంకట్ రెడ్డి,జిల్లా క్యాబినెట్ అదనపు కార్యదర్శి అనుమాల వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన సంకీర్ణం

-కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం కొలువుదీరింది. దేశానికి 17వ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ప్రమాణం చేశారు. వరుసగా మోడీ ప్రధాని కావడం ఇది మూడోసారి.%-% మోడీ సహా 72 మంది ప్రమాణ స్వీకారం

- తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురు
- 30 మందికి క్యాబినెట్ హోదా
- 36 మంది సహాయ మంత్రులు
- స్వతంత్ర హోదాలో మరో ఐదుగురు



సహాయ మంత్రులు ఇంద్రజీత్ సింగ్ %-% హర్యానా, జితేందర్ సింగ్ %-% రాజస్థాన్, అర్జున్ రాం మేఘావల్ %-% రాజస్థాన్, ప్రతాప్ రావ్ గణపతి రావ్ యాదవ్ %-% మహారాష్ట్ర (శివసేన షిండే, మిత్రపక్షం), జయంత్ చౌదరి %-% రాజ్యసభ (రాష్ట్రీరు లోక్ దళ్, మిత్రపక్షం), జితెన్ ప్రసాద్ %-% యూపీ, శ్రీపాద్ యసో నాయక్ %-% గోవా, పంకజ్ చౌదరి %-% యూపీ, క్రిషన్ పాల్ %-% హర్యానా ,రాం దాస్ అత్వాలే %-% రాజ్య సభ (ఆర్పీఐ, మిత్రపక్షం), రాంనాథ్ ఠాకూర్ %-% రాజ్యసభ (జేడీయూ, మిత్రపక్షం), నిత్యానంద్ రారు %-% బీహార్ , అనుప్రియా పాటిల్ %-% యూపీ (అప్నాదళ్, మిత్రపక్షం), వి సోమన్న %-% కర్ణాటక , పెమ్మసాని చంద్రశేఖర్ %-% ఏపీ (టీడీపీ, ్రతపక్షం), భూపతి రాజు శ్రీనివాస్ వర్మ %-% ఏపీ , ఎస్పీ సింగ్ భగేల్ %-% యూపీ (ఎస్సీ), శోభ కరణ్ లాజే %-% కర్నాటక , కీర్తీ వర్ధన్ సింగ్ %-% యూపీ ,బీఎల్ వర్మ %-% రాజ్యసభ, శాంతన్ ఠాకూర్ %-% పశ్చిమ గోదావరి, సురేశ్ గోపి %-% కేరళ, ఎల్. మురుగన్ %-% తమిళనాడు (ఎస్సీ), అజరు టంటా %-% ఉత్తరాఖండ్ , బండి సంజరు %-% తెలంగాణ, కమలేశ్ పాశ్వాన్ %-% యూపీ, భగీరథ్ చౌదరి %-% రాజస్థాన్, సతీష్ చంద్ర దూబే %-% రాజ్యసభ, సంజరు సేత్ %-% జార?ండ్, రవ్ నీత్ సింగ్ %-% పంజాబ్ (లుథియానా నుంచి ఓటమి), దుర్గాదాస్ యూకే %-% మధ్యప్రదేశ్, రక్షా నిఖిల్ ఖడ్సే %-% మహారాష్ట్ర , సుకాంత ముజుందార్ %-% పశ్చిమ బెంగాల్ , సావిత్రి ఠాకూర్ %-% మధ్యప్రదేశ్ , టోఖన్ సాహూ %-% చత్తీస్‌గఢ్, రాజ్ భూషణ్ చౌదరి %-% బీహార్, హర్ష్ మల్హోత్రా %-% ఢిల్లీ, నీముబెన్ జయంతి భారు బాంభానియా %-% గుజరాత్, మురళీధర్ మోహన్ %-% మహారాష్ట్ర, జార్జ్ కొరియన్ %-% కేరళ, పవిత్ర మార్గేరిటా %-% రాజ్యసభ

న్యూఢిల్లీ బ్యూరో:

కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం కొలువుదీరింది. దేశానికి 17వ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ప్రమాణం చేశారు. వరుసగా మోడీ ప్రధాని కావడం ఇది మూడోసారి. ఆదివారం సాయంత్రం విద్యుత్ కాంతుల మధ్య రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తొలుత ప్రధానిగా మోడీతో ప్రమాణం చేయించారు. సాయంత్రం 7:23 గంటలకు మోడీ ప్రధాన మంత్రిగా ప్రమాణం చేశారు. అనంతరం కేంద్ర మంత్రివర్గానికి సంబంధించిన అధికారికారిక పుస్తకంలో సంతకం చేశారు. తర్వాత రాష్ట్రపతి మంత్రివర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. మొత్తం 72 మందితో కూడిన మంత్రివర్గం ప్రమాణం చేసింది. ఇందులో 30 మంది క్యాబినేట్ మంత్రులుగా, 36 మంది సహాయ మంత్రులుగా, ఐదుగురు స్వతంత్ర హోదాలో సహాయ మంత్రులుగా బాధ్యతలు స్వీకరించారు. రాజ్యసభ నుంచి ఎనిమిది మంది ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రధాని మోడీ తర్వాత వరుసగా బీజేపీ ముఖ్యనేతలు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ, జేపీ నడ్డా, శివరాజ్ సింగ్ చౌహాన్, నిర్మలా సీతారామన్ తదితరులు ప్రమాణం చేశారు. అలాగే ఎన్డీఏ కూటమిలోని సభ్యులు కూడా కేంద్ర మంత్రులుగా ప్రమాణం చేశారు. ప్రధానితో పాటు బీజేపీ నుంచి 61 మంది ప్రమాణం చేశారు. ఇక మిత్రపక్షాలకు 11 మంత్రిపదవులు కేటాయించింది . అత్యధిక స్థానాలు గెలిచి కీలకంగా మారిన టీడీపీ, జేడీయూ, శివసేన (షిండే)కు తాలా రెండు స్థానాలు.. ఆర్ఎల్‌డీ, జేడీఎస్, అప్నాదళ్, హిందూస్తాన్ ఆవం మోర్చా, ఆర్పీఐ పార్టీల నుంచి ఒక్కో మంత్రికి స్థానం కల్పించింది. క్యాబినెట్‌లో 27 మంది ఓబీసీలు, 10 మంది ఎస్సీలు, ఐదుగురు ఎస్టీలు, ఐదుగురు మైనారిటీలు ఉన్నారు. క్యాబినెట్‌లో చేరిన 43 మందికి మూడుసార్లు మంత్రులుగా పనిచేసిన అనుభవం, 23 మందికి రాష్ట్రాల్లో మంత్రులుగా పనిచేసిన అనుభవం ఉంది.

ఏపీ నుంచి ముగ్గురు%ా

%ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొత్తం మూడు మంత్రి పదవులు దక్కాయి. కూటమిలో కీలకంగా వ్యవహరిస్తోన్న టీడీపీకి ఒక క్యాబినేట్, ఒక సహాయ మంత్రి ఇచ్చారు. ఇందులో భాగంగా వరుసగా మూడోసారి ఎంపీగా గెలిచిన రామ్మోహన్ నాయుడుకు క్యాబినేట్, పెమ్మసాని చంద్రశేఖర్‌కు సహాయ మంత్రిగా అవకాశం కల్పించారు. అలాగే బీజేపీకి చెందిన నరసాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాస వర్మకు కూడా మంత్రి వర్గంలో సహాయ మంత్రిగా స్థానం లభించింది.

తెలంగాణ నుంచి ఇద్దరికి..

తెలంగాణ నుంచి ఇద్దరిని మంత్రి పదవులు వరించాయి. రెండోసారి కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి ప్రమాణం చేశారు. బండి సంజరుకు తొలిసారిగా సహాయ మంత్రిగా మోడీ క్యాబినెట్‌లో చోటు దక్కింది.

హాజరైన అతిథులు

ప్రధాని నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పొరుగు దేశాలకు చెందిన అధ్యక్షులతో పాటు, దాదాపు 8 వేల మంది హాజరయ్యారు. శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్ సింఘే, మాల్దీవుల అధ్యక్షులు మొహమ్మద్ ముయిజ్జు, సీషెల్స్ వైస్ ప్రెసిడెంట్ అహ్మద్ అఫీఫ్, బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి షేక్ హసీనా, మారిషస్ ప్రధాన మంత్రి ప్రవింద్ కుమార్ జుగ్నాథ్, నేపాల్ ప్రధాన మంత్రి పుష్ప కమల్ దహల్ ప్రచండ, భూటాన్ ప్రధాన మంత్రి షెరింగ్ టోబ్గే లు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, మిత్రపక్షాల నుంచి చంద్రబాబు, పవన్ కల్యాణ్, నితీష్ కుమార్, ఇతర పార్టీ నేతలు పాల్గొన్నారు. అలాగే సినీ ప్రముఖులు రజినీ కాంత్, అక్షరు కుమార్, షారుఖ్ ఖాన్, వ్యాపార దిగ్గజాలు గౌతం అదానీ, ముకేశ్ అంబానీతో పాటు పలువురు హాజరయ్యారు.

మంత్రివర్గం నుంచి వీరు అవుట్

ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ నుంచి ఎన్నికల్లో ఓడిపోయిన స్మృతి ఇరానీతో పాటు, మాజీ కేంద్ర మంత్రులు అనురాగ్ ఠాకూర్, పురుషోత్తమ్ రూపాలా, రాజీవ్ చంద్రశేఖర్, నారాయణ్ రాణే, భారతీ పవార్, రావుసాహెబ్ దాన్వేలకు మంత్రి పదవులు దక్కలేదు.


సహాయ మంత్రి పదవిని తిరస్కరించిన ఎన్‌సీపీ

సహాయ మంత్రి పదవిని ఎన్‌సీపీ (అజిత్ పవార్) తిరస్కరించింది. క్యాబినెట్ ర్యాంక్ కావాలని ఎన్సీపీ డిమాండ్ చేస్తోంది. ఎన్‌డీఏ ప్రభుత్వంలో స్వతంత్ర బాధ్యత కలిగిన కేంద్ర సహాయ మంత్రిగా ప్రఫుల్ పటేల్‌కు స్థానం కల్పిస్తామన్న బీజేపీ ప్రతిపాదనను ఎన్‌సీపీ తిరస్కరించింది. బీజేపీ మిత్రపక్షమైన ఎన్‌సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా పనిచేసినందున, స్వతంత్ర బాధ్యత కలిగిన సహాయ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించడం తమకు ఇష్టం లేదని స్పష్టం చేసింది. ”మేము మా వైఖరిని బీజేపీ నాయకత్వానికి తెలియజేసాం. వారి స్పందన కోసం కొన్ని రోజులు వేచి ఉంటాం” అని ప్రఫుల్ పటేల్ అన్నారు.









## మోదీ కేబినెట్‌లో అత్యంత పిన్న వయస్కుడు రామ్మోహన్



న్యూఢిల్లీ: ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ ప్రమాణ స్వీకార మహోత్సవం ఉల్లాసంగా జరిగింది. మోదీ కేబినెట్‌లో అతిపిన్న వయస్కుడిగా టీడీపీ ఎంపీ కింజారపు రామ్మోహన్ నాయుడు నిలిచారు. శ్రీకాకుళం నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎంపీగా ఎన్నికైన రామ్మోహన్ వయసు 36 సంవత్సరాలే. 26 ఏళ్లకే తొలిసారి ఎంపీగా గెలుపొందారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఆయనతోపాటు టీడీపీ నుంచి మరో ఎంపీ చంద్రశేఖర్ పెమ్మసానిని కూడా మంత్రి పదవి వరించింది. పెమ్మసాని గుంటూరు ఎంపీగా తొలిసారి గెలుపొందారు. తొలి గెలుపుతోనే నేరుగా కేంద్రమంత్రి పదవి చేపట్టడంతో ఆయన ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కాగా, కేంద్ర మాజీమంత్రి, దివంగత ఎర్రన్నాయుడు కుమారుడిగా రామ్మోహన్ నాయుడు రాజకీయాల్లోకి వచ్చారు. ఎర్రన్నాయుడు 2012లో రోడ్డు ప్రమాదంలో మరణించడంతో రాజకీయాల్లోకి వచ్చిన రామ్మోహన్ నాయుడు 2014, 2019, 2024 ఎన్నికల్లో శ్రీకాకుళం నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీచేసి మూడుసార్లు గెలిచారు. రామ్మోహన్ ఆర్కేపురంలోని దిల్లీ పబ్లిక్ స్కూల్‌లో పాఠశాల విద్య పూర్తి చేశారు. ఆపై ప్రఖ్యాత పర్డ్యూ విశ్వవిద్యాలయం నుండి ఎలక్ట్రికల్ ఇంజినీర్‌గా గ్రాడ్యుయేట్ పట్టా పొందారు. ఆ తరువాత ఎంబీఏలో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ అభ్యసించారు. తండ్రిలాగే రామ్మోహన్ కూడా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు అత్యంత సన్నిహితుడిగా ఉన్నారు. గతంలోనూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఎంపీగా అసాధారణ పనితీరు కనబరిచినందుకు రామ్మోహన్‌ను 2020లో సంసద్ రత్న అవార్డుతో సత్కరించారు

# కాంగ్రెస్‌కు డిప్యూటీ స్పీకరు?

### పదేళ్ల తర్వాత లోక్‌సభలో ప్రతిపక్ష నేత హోదా

న్యూఢిల్లీ: 18వ లోక్‌సభలో ఇండియా ఐక్య సంఘటన పార్టీల సీట్ల సంఖ్య పెరగడంతో దిగువ సభ పదేళ్ల తర్వాత ప్రతిపక్ష నాయకుడిని పొందేందుకు సిద్ధమయ్యింది. గత ఐదేళ్లుగా ఖాళీగా ఉన్న డిప్యూటీ స్పీకర్ పదవికి త్వరలో ఎన్నికలు జరుగుతాయని ప్రతిపక్ష నేతలు కూడా ఆశిస్తున్నారు. జూన్ 5న రద్దయిన 17వ లోక్‌సభ పూర్తి కాలానికి డిప్యూటీ స్పీకర్‌ను కలిగి లేదు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత లేకుండా దిగువ సభకు ఇది వరుసగా రెండోసారి. ప్రతిపక్ష నేతను పొందే దిగువ సభపై అందరి దృష్టి ఉంది. అలాగే, డిప్యూటీ స్పీకర్ పదవికి కూడా ఎన్నిక జరుగుతుందని అందరూ ఆశిస్తున్నారు. ఈ పదవి సాధారణంగా ప్రతిపక్ష శ్రేణులకు వెళుతుంది.



పార్లమెంటుకు సంబంధించిన వ్యూహంపై ఇండియా ఐక్య సంఘటన ఇంకా ఎలాంటి సమన్వయ సమావేశాన్ని నిర్వహించనప్పటికీ, ఈసారి డిప్యూటీ స్పీకర్ పదవిని ఖాళీగా ఉంచకూడదని ఒత్తిడి తెస్తామని ఒక ప్రతిపక్ష నాయకుడు చెప్పారు. 'బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించారు. గత ఐదేళ్లలో వారు ఏ డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకోలేదు. వారు గుణపాఠం నేర్చుకొని ఈసారి డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకుంటారని ఆశిస్తున్నాం' అని టీఎంసీ నాయకుడు ఒకరు అన్నారు. 17వ లోక్‌సభలో బీజేపీ 303 సీట్లతో పూర్తి మెజారిటీతో ఓం బిర్లాను స్పీకర్‌గా ఎన్నుకుంది. మొదటిసారిగా, ఐదేళ్ల కాలానికి డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకోలేదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 93 ప్రకారం, లోక్‌సభ వీలైనంత త్వరగా ఇద్దరు సభ్యులను స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నుకోవాలి. ఈ పదవులకు నిర్దిష్ట కాలపరిమితి ఉండదు. 'డిప్యూటీ స్పీకర్ కార్యాలయం రాజ్యాంగ ఆవశ్యకం. అయితే, సమస్యాత్మక ధోరణి ఏమిటంటే, జాతీయ, రాష్ట్ర శాసనసభలు డిప్యూటీ స్పీకర్ పదవులను భర్తీ చేయలేదు. ఉదాహరణకు, 2019-2024 మధ్య డిప్యూటీ స్పీకర్ లేరు. రాజస్తాన్ గత అసెంబ్లీకి దాని పూర్తి ఐదేళ్ల కాలానికి డిప్యూటీ స్పీకర్ కూడా లేరు' అని పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్‌లో శాసన, పౌర ఎంపిక కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తున్న చక్షు రాయ్ పీటీఐకి చెప్పారు. కాగా దీనికి ముందు దిగువ సభకు డిప్యూటీ స్పీకర్ లేని సుదీర్ఘ కాలం 12వ లోక్‌సభలో ఉంది.




## ఫొటోలు, వీడియోలు సాక్ష్యం కావు దిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ: సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకూ పెరిగిపోతోంది. డీప్ ఫేక్ ఫొటోలే అసలైన ఫొటోలుగా చలామణి అవుతున్న రోజుల్లో ఫొటోలు, వీడియోలను సాక్ష్యాలుగా పరిగణించలేమని దిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. కేవలం ఫొటోలు, వీడియోలు ఇస్తే సరిపోదని, అవి నిజమైనవేననే ఆధారాలు కూడా ఇవ్వాల్సిందేనని తేల్చిచెప్పింది. ఈ మేరకు ఓ జంట విడాకుల కేసుకు సంబంధించి దిల్లీ హైకోర్టు ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. దిల్లీకి చెందిన ఓ జంటకు ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేసింది.

భార్య, ఐదేళ్ల కూతురుకు కలిపి నెలనెలా రూ.75 వేలు భరణం కింద చెల్లించాలని భర్తను కోర్టు ఆదేశించింది. అయితే, తన భార్యకు వివాహేతర సంబంధం ఉందని, అందువల్ల తాను ఎలాంటి భరణం చెల్లించాల్సిన అవసరం లేదని భర్త వాదించారు. ఫ్యామిలీ కోర్టు తీర్పును హైకోర్టులో సవాల్ చేశాడు. భార్య వివాహేతర సంబంధానికి సాక్ష్యంగా ఫొటోలను కోర్టుకు సమర్పించాడు. ఈ కేసును జస్టిస్ రాజీవ్ షక్దర్, జస్టిస్ అమిత్ బన్సల్ ధర్మాసనం విచారించింది. భార్యకు వివాహేతర సంబంధం ఉందంటూ భర్త సమర్పించిన ఫొటోలు స్పష్టంగా లేవని ధర్మాసనం అభిప్రాయపడింది. అంతేకాకుండా డీప్ ఫేక్ ఫొటోల బెడద నేపథ్యంలో ఆ ఫొటోలను సాక్ష్యంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. మరింత స్పష్టమైన ఫొటోలు, అవి నిజమైనవేననే ఆధారాలతో కోర్టుకు అందజేస్తే పరిశీలిస్తామని పేర్కొంది.

## నలుగురు బందీల కోసం 274 మంది బలి

### ఆగని ఇజ్రాయిల్ దాడులు



గాజా: గాజాలో ఉద్రృత పోరు కొనసాగుతోంది. సెంట్రల్ గాజాలోని రెండు వేర్వేరు ప్రదేశాల్లో ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించి... నలుగురు బందీలను కాపాడినట్లు ఇజ్రాయిల్ ప్రకటించింది. ఈ ప్రయత్నంలో టెల్అవీవ్ దళాలు జరిపిన దాడుల్లో స్థానికంగా భారీ ప్రాణనష్టం జరిగినట్లు తెలుస్తోంది. దాదాపు 274 మంది పలస్తీనీయన్లు ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య విభాగం వెల్లడించింది. మరో 700 మంది గాయపడ్డారని పేర్కొంది. బాధితుల హాహాకారాలతో అల్-అక్సా ఆసుపత్రి నిండిపోయినట్లు ఓ స్వచ్ఛంద సంస్థ తెలిపింది. బందీలను రక్షించే సమయంలో బలగాలపై భారీఎత్తున దాడులు జరిగాయని ఇజ్రాయిల్ సైన్యం అధికార ప్రతినిధి డేనియల్ హగారీ తెలిపారు. ఈ సహాయ చర్యల్లో ఓ అధికారి మృతి చెందినట్లు చెప్పారు. 'నుసిరత్‌లోని రెండు వేర్వేరు అపార్ట్‌మెంట్‌లలో బందీలను ఉంచారు. వాటి మధ్య దాదాపు 200 మీటర్ల దూరం ఉంది. రెండు భవంతుల్లోకి మా బలగాలు ఒకే సమయంలో ప్రవేశించాయి. అయితే వారిపై పెద్దఎత్తున దాడులు జరిగాయి. పరిసరాల నుంచి రాకెట్ గ్రనేడ్‌లు ప్రయోగించారు. దీంతో బలగాలను, బందీలను రక్షించేందుకు ప్రతిచర్యలు తీసుకున్నాం' అని వివరించారు. గత ఏడాది అక్టోబరులో హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయిల్‌పై మెరుపుదాడి చేశారు. దీంతో దాదాపు 250 మందిని కిడ్నాప్ చేసి గాజాకు తరలించారు. నవంబరులో రెండు పక్షాల నడుమ కాల్పుల విరమణ సమయంలో కొంతమందిని విడిచిపెట్టారు. ఇంకా 120 మంది హమాస్ చెరలో ఉన్నారని ఇజ్రాయిల్ చెబుతోంది. వారిని గాజాలోని జనసమ్మర్థ ప్రదేశాలు, సొరంగాల్లో ఉంచినట్లు సమాచారం. దీంతో వారిని కాపాడటం టెల్అవీవ్‌కు సవాల్‌గా మారుతోంది. ఫిబ్రవరిలోనూ ఇదే తరహా ఆపరేషన్ నిర్వహించి...ఇద్దరు బందీలను కాపాడగా 74 మంది పలస్తీనీయన్లు మృతి చెందారు.



## మహారాష్ట్రలో భారీ వర్షాలు

ముంబై: మహారాష్ట్ర రాజధాని ముంబై సహా సమీప ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శనివారం నుండి భారీ వర్షాలు కురుస్తున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అధిక ఉష్ణోగ్రతలు, తేమతో కూడిన వాతావరణం నుండి ఈ వర్షాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. అయితే భారీ వర్షాల కారణంగా మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లా మల్జిపాడ ప్రాంతంలో రహదారి కుంగిపోయింది. ఈ ప్రాంతంలో మరమ్మతులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ముంబై-అహ్మదాబాద్ జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం నాలుగు గంటల పాటు ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. థానే, పాల్ఘర్ జిల్లాల్లోని రోడ్లపై వరద నీరు ముంచెత్తినట్లు అధికారులు తెలిపారు. థానేలో చాలాచోట్ల చెట్లు నేలకూలాయి. థానే, నాసిక్, ఛత్రపతి శంభాజీనగర్, అహ్మద్ నగర్, సతారా, జల్గావ్ సహా మహారాష్ట్రలోని ఇతర జిల్లాల్లో శనివారం నుండి వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం ఉదయం 8.30 వరకు 24 గంటల వ్యవధిలో ముంబైలో 60 మి.మీ కంటే అధిక వర్షపాతం నమోదైందని అధికారులు వెల్లడించారు. థానేలో 37.06 మి.మీ వర్షపాతం నమోదైంది. దక్షిణ ముంబైలోని కొలాబా అబ్జర్వేటరీలో 67 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైంది. శాంతాక్రజ్ అబ్జర్వేటరీలో 64 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది.

## ఒడిశా సీఎం అభ్యర్థిపై ఉత్కంఠ

భువనేశ్వర్: ఒడిశాలో తొలిసారి ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ సిద్ధమవుతోంది. తొలుత జూన్ 10న ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుం దని భావించినప్పటికీ... దానిని 12కు వాయిదా వేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బిజీ షెడ్యూల్ కారణంగా తాజా మార్పు చోటుచేసుకుం దని బీజేపీ నేతలు జతిన్ మొహంతి, విజయ్‌పాల్ సింగ్ వెల్లడించారు. ప్రధానిగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేయడం, మరుసటి రోజు నూతన ఎంపీలతో మోదీ భేటీ కానుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. వీటితోపాటు బీజేపీ శాసనసభా పక్ష సమావేశం జూన్ 11న జరగనుంది. ఈ క్రమంలోనే ఒడిశా కొత్త సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమం వాయిదా పడింది. ఒడిశా కొత్త ముఖ్యమంత్రి ఎవరనే విష యంపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. సీనియర్ బీజేపీ నేత, కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికైన సురేశ్ పూజారి పేరు తెరపైకి వచ్చింది. తాజాగా ఆయన దిల్లీ బయలుదేరి వెళ్లారు. దీంతో ముఖ్యమంత్రి ఆశావహుల జాబితాలో పూజారి పేరు కూడా ఉందనే ఊహాగానాలు మొదలయ్యాయి. 2019 ఎన్నికల్లో బార్‌గఢ్ లోక్‌సభ స్థానం నుంచి ఆయన గెలుపొందారు. తాజాగా అసెంబ్లీ ఎన్నికల్లో బ్రజారాజ్‌నగర్ అసెంబ్లీ స్థానం నుంచి విజయం సాధించారు. అయితే, సీఎం ఎవరనే అంశంపై బీజేపీ అధిష్ఠానం మాత్రం ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. దీనిపై ఉత్కంఠ వీడాలంటే మరో రెండు రోజులు ఆగాల్సిందేనని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మన్మోహన్ సమాల్ పేర్కొన్నారు. దీనిపై బీజేపీ పార్లమెంటరీ బోర్డు తుది నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఇదిలా ఉంటే రెండున్నర దశాబ్దాలపాటు రాష్ట్రాన్ని పాలించిన బిజూ జనతాదళ్... తాజా అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలయింది. మొత్తం 147 అసెంబ్లీ స్థానాలకుగాను బీజేపీ 78 చోట్ల గెలిచింది. ముఖ్యమంత్రి అభ్యర్థి పేరు చెప్పకుండానే ఎన్నికల్లో ముమ్మర ప్రచారం చేసిన కాషాయ పార్టీ... ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లు కైవసం చేసుకుంది.

## రూ.14,800 కోట్ల ఎఫ్‌పీఐలు వెనక్కి

న్యూఢిల్లీ: విదేశీ సంస్థాగత మదుపర్లు పెద్దఎత్తున పెట్టుబడులను దేశీయ మార్కెట్ల నుంచి ఉపసంహరించుకున్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు అంచనాలకు భిన్నంగా రావడం... అదే సమయంలో చైనా స్టాక్ మార్కెట్ ఆకర్షణీయంగా ఉండటంతో ఈ నెల మొదటి వారంలో ఎఫ్‌పీఐలు దేశీయ స్టాక్ మార్కెట్ నుంచి దాదాపు రూ.14,800 కోట్లు వెనక్కి తీసుకున్నారు. మారిషస్‌తో భారత్‌కున్న పన్ను ఒప్పందాన్ని సవరిస్తారన్న ఆందోళనలు, అమెరికా బాండ్ రాబడుల్లో స్థిరమైన పెరుగుదల కారణంగా ఏప్రిల్‌లో రూ.8,700 కోట్లకు పైగా పెట్టుబడులు వెనక్కి తీసుకున్నారు. మే నెలలో ఎన్నికల ఫలితాలపై భిన్న అంచనాల కారణంగా ఏకంగా రూ.25,586 కోట్లను మార్కెట్ నుంచి తరలించారు. మార్చిలో రూ.35,098 కోట్లు, ఫిబ్రవరిలో నికరంగా రూ.1,539 కోట్ల పెట్టుబడులు పెట్టారు. జనవరిలో రూ.25,743 కోట్లు వెనక్కితీసుకున్నారు. ఈ నెల జూన్ 7 నాటికి నికరంగా రూ.14,794 కోట్ల డబ్బును మార్కెట్ నుంచి ఉపసంహరించుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి భారీ మెజార్టీతో గెలుస్తుందని దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. దీంతో మార్కెట్ బాగా రాణించింది. తీరా ఫలితాలు అందుకు భిన్నంగా రావడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీంతో సూచీలు నష్టాలు చవిచూశాయి. లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాకపోవడం వల్ల విదేశీ పెట్టుబడుదారులు ఆందోళన చెందుతున్నారని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అదే సమయంలో చైనా స్టాక్ మార్కెట్ ఆకర్షణీయంగా ఉండటంతో పెట్టుబడులు అక్కడికి తరలి వెళ్లాయంటున్నారు. మరోవైపు డెట్ మార్కెట్‌లో ఎఫ్‌పీఐలు రూ.4,000 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టారు. మార్చిలో రూ.13,602 కోట్లు, ఫిబ్రవరిలో రూ.22,419 కోట్లు, జనవరిలో రూ.19,836 కోట్లు పెట్టారు. జేపీ మోర్గాన్ సూచీలో భారత ప్రభుత్వ బాండ్లు చేరడంతో ఈ పెట్టుబడులు వచ్చాయి. ఇలా మొత్తంగా 2024లో ఎఫ్‌పీఐలు ఇప్పటివరకు ఈక్విటీల నుంచి రూ.38,158 కోట్ల నికర మొత్తాన్ని ఉపసంహరించుకోగా... డెట్ మార్కెట్లో రూ.57,677 కోట్లు పెట్టుబడులు పెట్టారు.


# బెదిరిన బీజేపీ

- యూపీ, మహారాష్ట్ర, బెంగాల్‌లో ఎదురుదెబ్బ
- అక్కడ 170 స్థానాల్లో దక్కింది 54 సీట్లే
- కాషాయ పార్టీకి మింగుడుపడని వైనం
- భవిష్యత్ రాజకీయ పరిణామాలపై ఆందోళన

లక్నో/ముంబై/కోల్‌కతా: 18వ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు కాషాయ పార్టీ బీజేపీకి మింగుడుపడటం లేదు. ఏదో విధంగా అధికారాన్ని చేజిక్కిందనుకున్నప్పటికీ మూడు అతిపెద్ద రాష్ట్రాలయిన ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్‌లో తీవ్ర ఎదురుగాలి చవిచూడటంపై ఆ పార్టీ కేంద్ర, రాష్ట్ర నాయకులు ఆందోళన చెందుతున్నారు. ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్‌లో 170 మంది లోక్‌సభ ఎంపీలు ఉన్నారు. ఇందులో నరేంద్ర మోదీ పార్టీ కేవలం 54 స్థానాల్లో మాత్రమే గెలుపొందింది. మూడు పెద్ద రాష్ట్రాల్లోని 170 సీట్లు... యూపీ (80), మహారాష్ట్ర (48), బెంగాల్ (42) నితీశ్ కుమార్, నారా చంద్రబాబు నాయుడు అనే రెండు 'ఎన్' అండదండలు లేకుండానే మోదీ మూడవసారి ప్రధానిగా ఉండటానికి సహాయ పడతాయి. మూడు పెద్ద రాష్ట్రాలు 2019లో మోదీ, బీజేపీ చుట్టూ అజేయత ప్రకాశాన్ని సుస్థిరం చేయడంలో కీలక పాత్ర పోషించాయి. కానీ కాలం మారి ఉండవచ్చు అని లోక్‌సభ ఎన్నికల ఫలితాలు చూపిస్తున్నాయి.

**బెంగాల్‌లో టీఎంసీని ఎదుర్కోలేకపోయిన బీజేపీ**

2019 నాటి బిగ్ బెంగాల్ బ్యాంగ్ 2021లో ఒక దగ్గర కొసమెరుపుతో ముగిసింది. ఆ పార్టీ 2019లో రాష్ట్రంలో 18 లోక్‌సభ స్థానాలను గెలుచుకుంది. అయితే రెండేళ్ల తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆ విజయాన్ని పునరావృతం చేయడంలో విఫలమైంది. 2024లో లోక్‌సభ ఎన్నికలకు బీజేపీ వెళ్లినప్పుడు పుంజుకున్నట్లు అనిపించింది. మహిళలపై లైంగిక వేధింపులు, ఉపాధ్యాయుల నియామక కుంభకోణం, కలకత్తా హైకోర్టు తీర్పు, భూకబ్జా ఆరోపణలతో పాటు సందేశ్‌ఖాలీలో జరిగిన ఆందోళనతో మమతా బెనర్జీకి వ్యతిరేకంగా స్పష్టమైన అధికార వ్యతిరేకత వ్యక్తమైంది. అయితే ప్రతి ఎన్నికల ముందు మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని వెంటాడుతున్న ఇతర అవినీతి సమస్యలు ఉన్నప్పటికీ, ఆమె పార్టీ ప్రతి ఎన్నికలలో విజయం సాధించింది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో 2019 సార్వత్రిక ఎన్నికల్లో పొందిన 40.6 శాతం కంటే 38.73 శాతం ఓట్ల శాతం స్వల్పంగా తక్కువగా ఉన్నప్పటికీ, ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 12 స్థానాలకు పడిపోయింది. 2021 అసెంబ్లీ ఎన్నికలలో వచ్చిన 37 శాతం ఓట్ల కంటే కొంచెం ఎక్కువ. మరోవైపు రాష్ట్రంలో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీ తన సంఖ్యను 22 నుంచి 29కి పెంచుకోవడమే కాకుండా, ఓట్ల వాటాను 45.77 శాతానికి పెంచుకుంది. ఇది గత లోక్‌సభ ఎన్నికల కంటే 2 శాతం పాయింట్ల పెరుగుదల. కృష్ణనగర్, ఆరంబాగ్ (మోదీ ప్రచారం చేసిన చోట) వంటి దక్షిణ బెంగాల్ స్థానాల్లో చాలావరకు బీజేపీ సునాయాసంగా గెలుస్తుందని భావించిన వాటిలో కాషాయ పార్టీ ఘోరంగా ఓడిపోయింది. 'దేశవ్యాప్తంగా మోదీ వేవ్ లేదనడాన్ని కాదనలేం. పశ్చిమ బెంగాల్ కూడా భిన్నంగా లేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమ పథకాలపై తృణమూల్ భారీగా ప్రచారం చేసింది. మేము దానిని ఎదుర్కోలేకపోయాము' అని బీజేపీ బెంగాల్ నాయకుడు ఒకరు తెలిపారు. ఫలితాల నుంచి బీజేపీ బెంగాల్ ఇద్దరు నాయకులు... బిష్ణుపూర్ నుంచి కేవలం 5 వేల ఓట్ల తేడాతో సౌమిత్రా ఖాన్ గెలవగా, రాష్ట్ర నాయకత్వంపై బహిరంగంగానే విమర్శలు చేసిన పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దిలీప్ ఘోష్ బుర్ద్వాన్-దుర్గాపూర్ నుంచి కీర్తి ఆజాద్ చేతిలో 1.38 లక్షల ఓట్లతో ఓటమి పాలయ్యారు. ఇక బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్ కూడా కేవలం 10 వేల ఓట్ల స్వల్ప మెజారిటీతో గెలుపొందారు. 2019లో ఆయన గెలుపు ఆధిక్యం 33 వేలకు పైగా ఉంది. బీజేపీ ప్రచార ముఖమైన అధికారి ఫలితాల తర్వాత ప్రజల్లో కనిపించడం లేదు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత అధికారి విఫలమవడం ఇది రెండోసారి. దిలీప్ ఘోష్ నేతృత్వంలో 2019లో బీజేపీ తృణమూల్‌కు తీవ్రమైన సవాలుగా నిలిచింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత ఆయనను పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించారు. ఈ ఎన్నికల్లో అతను గతసారి గెలిచిన మిడ్నాపూర్ నుంచి బుర్ద్వాన్-దుర్గాపూర్‌కు మారాల్సి వచ్చింది. మిడ్నాపూర్ సీటును కూడా బీజేపీ కోల్పోయింది.



బెంగాల్‌కు చెందిన 12 మంది బీజేపీ ఎంపీలలో 'కనీసం ఐదుగురు' మమతా బెనర్జీ పార్టీతో సంప్రదింపులు జరుపుతున్నారని, పార్టీ మారాలనే ఆశతో ఉన్నారని వార్తలు వినిపిస్తున్నాయి. హోం శాఖ సహాయ మంత్రి నిసిత్ ప్రమాణిక్ ఓడిపోయిన కూచ్ బెహార్‌లో ఇప్పటికే మూడు పంచాయతీలను తృణమూల్ స్వాధీనం చేసుకుంది. శనివారం మరో ఐదుగురు పంచాయతీ సభ్యులు తృణమూల్‌లో చేరారు.

**మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల రణరంగం వేళ...**

ఈ ఏడాది చివర్లో మహారాష్ట్ర (హర్యానాతో పాటు) అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. బీజేపీ, దాని మిత్ర పక్షాల ప్రదర్శన పేలవంగా ఉన్నప్పటికీ, ప్రత్యర్థి మహా వికాస్ అఘాదీ (ఎంవీఏ) సంఖ్యాపరంగా అంత సౌకర్యంగా లేదు. ఎంవీఏ (కాంగ్రెస్, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన, శరద్ పవార్‌కు చెందిన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీతో కూడినది) సుమారు 44 శాతం ఓట్లు పోలయ్యాయి. మహాయుతి (బీజేపీ, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీ) ఉన్నప్పటికీ తక్కువ స్థానాల్లో 43.6 శాతం ఓట్లు వచ్చాయి. అయితే 2019లో గెలిచిన 23 లోక్‌సభ స్థానాల నుంచి బీజేపీ తొమ్మిదికి పడిపోయింది. అయితే దాని మిత్రపక్షాలు షిండే, అజిత్ పవార్‌కు చెందిన రెండు పార్టీలు పోటీ చేసిన 19 సీట్లలో ఎనిమిది మాత్రమే దక్కించుకున్నారు. మహారాష్ట్రలో కూటమిలో అత్యధికంగా లబ్ధి పొందుతున్నది కాంగ్రెస్, అది పోటీ చేసిన 17 స్థానాల్లో 13 స్థానాలు గెలుచుకుంది. ముంబైకి చెందిన ఒక కాంగ్రెస్ నాయకుడు మాట్లాడుతూ 'ఈ పార్టీలన్నీ కలిసి రావడం వల్ల బీజేపీకి అత్యంత నష్టం వాటిల్లింది. కీలకమైన సీట్లను గెలుచుకోవడంలో మాకు సహాయపడిన మరో అంశం మాజీ ప్రత్యర్థుల మధ్య ఓట్లను పూర్తిగా బదిలీ చేయడం' అని తెలిపారు. అయితే ఠాక్రేల వెంట ఉన్న సంప్రదాయ సేన ఓటర్లు కాంగ్రెస్‌కు ఓటేస్తారా అనే ఆందోళనలు ఉన్నాయని ఆయన అంగీకరించారు. ఉద్ధవ్ ఠాక్రే కూడా ముస్లింలు బలమైన హిందుత్వ వైఖరికి పేరుగాంచిన సేనకు ఓటు వేయడంతో బహుశా మొదటిసారిగా లాభపడ్డారు. వ్యవసాయ సంక్షోభం, మరాఠా కోటా విషయంలో ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని ప్రభుత్వం పల్టీలు కొట్టడం, శివసేన, ఎన్‌సీపీ రెండింటిలో ఏర్పడిన చీలికలు, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని ఎంవీఏ ప్రభుత్వాన్ని పడగొట్టడం, అలాగే కాంగ్రెస్, దాని మిత్ర పక్షాల ఎడతెగని ప్రచారం, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ కోరుకోవడం వంటివి కాషాయ పార్టీని ఓడించడంలో కీలక పాత్ర పోషించాయి.

## జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు వచ్చేశాయ్



న్యూఢిల్లీ: దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలైన ఐఐటీల్లో ఇంజినీరింగ్ సీట్ల భర్తీకి నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. గత నెల 26న జరిగిన ఈ పరీక్ష ప్రాథమిక కీని ఇటీవల విడుదల చేసిన ఐఐటీ మద్రాస్.. తాజాగా తుది కీ, జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలను ప్రకటించింది. దేశంలోని ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలతో పాటు కేంద్ర ప్రభుత్వ ఉన్నత విద్యాసంస్థల్లో సీట్లు భర్తీ చేసేందుకు నిర్వహించిన ఈ పరీక్షను దాదాపు 2 లక్షల మంది రాయగా... వీరిలో తెలుగు రాష్ట్రాల నుంచి 40 వేల మంది ఉన్నారు. బీటెక్, బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ (బీఎస్), ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో సీట్ల భర్తీకి జోసా పేరిట సంయుక్తంగా కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఈ కౌన్సెలింగ్ ప్రక్రియ జూన్ 10 నుంచి జులై 23 వరకు కొనసాగనుంది.